భద్రాద్రి రామయ్యకు సహస్ర కలశాభిషేకం

సహస్ర కలశాభిషేకం నిర్వహిస్తున్న వైదిక సిబ్బంది

భద్రాచలం, ఫిబ్రవరి 12: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో బుధవారం స్వామి వారికి సహస్ర కలశాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వెయ్యి కలశాలలో వివిధ నదీ జలాలతో, పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో స్వామి వారికి విశేష అభిషేకం నిర్వహించారు. మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ స్వామి వారికి విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు. విశేష అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు స్వామి వారికి దూపదీప నైవేద్యాలు వైదిక సిబ్బంది సమర్పించారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

వేసవి సమీపిస్తుండడంతో స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు క్యూలైన్లో వేచి ఉండే సమయంలో వారికి మజ్జిగ పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఈవో ఎల్.రమాదేవి బుధవారం ప్రారంభించారు.

జేఈఈ ఫలితాల్లో గుండాల విద్యార్థుల ప్రతిభ

ఉత్తమ పర్సంటేజీలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గుండాల, ఫిబ్రవరి 12: జేఈఈ ఫలితాల్లో మారుమూల గిరిజన ప్రాంతమైన గుండాల గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. డి.నరసింహ, ఎన్.దేవిప్రసాద్, జి.మనోహర్, బి.సతీష్ కుమార్, బి.గణేష్ ఉత్తమ పర్సంటీజీలు సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ విప్పా సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ.రామచంద్రరావు, కళాశాల అధ్యాపక, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు అభినందించారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థి ప్రతిభ

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 12: జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాల్లో స్థానిక వీకేడీవీఎస్ రాజు జూనియర్ కళాశాల విద్యార్థి కొచ్చర్ల భగత్.. 91.6184 శాతం మార్కులతో ప్రతిభ చాటాడు. అతడిని ప్రిన్సిపాల్ వెలుగోటి శేషుబాబు, అధ్యాపకులు అభినందించారు.

యువత విద్య, క్రీడలపై దృష్టి సారించాలి

వాలీబాల్ కిట్ అందజేస్తున్న సీఐ రవీందర్

గుండాల, ఫిబ్రవరి 12: గుండాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని అడవి రామావరం గ్రామాన్ని గుండాల సీఐ లోడిగ రవీందర్, సిబ్బంది సందర్శించి వారికి వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ.. ఆదివాసీ యువత అసాంఘీక శక్తులకి దూరంగా ఉండాలని, అభివృద్ధి దిశగా పయనించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలను తమ దైనందిక కార్యక్రమాల్లో భాగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా.. అనుమానాస్పద వ్యక్తులు వచ్చినా పోలీసులకు తెలియజేయాలన్నారు.

బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్

అభినందనలు అందుకుంటున్న హరిప్రియ

పాల్వంచ, ఫిబ్రవరి 12: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ ఫైనలియర్ విద్యార్థిని పొట్లపువ్వు హరిప్రియ, మంగళవారం సికింద్రాబాద్‌లో జరిగిన ఎలైట్ ఉమెన్ స్టేట్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ 57–60 కేజీల విభాగంలో విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఆమెకు బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఇన్‌చార్జ్ పీడీ పొట్లపువ్వు శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

అమ్మకం

★శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సత్తుపల్లి బ్రాంచి వారి ఈ క్రింది వాహనములు అమ్మకమునకు కలవు.
AP16TS -4637 TATA LPT 3718 -2018,
AP16TA -8566 EICHER 35.31 -2012,
AP16TS -6559 TATA LPT 3718 -2018,
TS28TA -1976 M/M 475 DI -2017,
TS04FG0764 SWARAJ 834 XM -2019,
సంప్ర : 9666382345. గమనిక : ప్రకటన తేదీ నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును.
KMM

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

WANTED

★ ప్రముఖ రియల్ ఎస్టేట్స్ ఆఫీసు, ఖమ్మం నందు అనుభవం కలిగిన డ్రైవర్స్, కారు డ్రైవర్‌గా పని చేయుటకు కావలెను. సంప్రదించవలసిన నెంబర్లు : 9985953170, 9640231009
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కేసీఆర్ జన్మదినాన మొక్కలు నాటాలి

దమ్మపేట : పోస్టర్ ఆవిష్కరిస్తున్న మెచ్చా నాగేశ్వరరావు

చంద్రుగొండ : మాట్లాడుతున్న నాయకులు

దమ్మపేట, ఫిబ్రవరి 12: రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 17న జరిగే వృక్షోత్సవంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమ పోస్టర్‌ను ఆయన బుధవారం మండలంలోని తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. మొక్క నాటిన తర్వాత, అక్కడే సెల్ఫీ దిగి 9000365000 నంబరుకు పంపాలని కోరారు. నాయకులు రావు జోగేశ్వరరావు, సోయం వీరభద్రం, దొడ్డ రమేష్, గాజుబోయిన ఏసుబాబు, తూత నాగమణి, ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వైపు.. ప్రజల చూపు

చంద్రుగొండ, ఫిబ్రవరి 12: కాంగ్రెస్ పరిపాలనపై గ్రామాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదని, ప్రజలంతా బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. పార్టీ మండల విస్తృత సమావేశం బుధవారం చంద్రుగొండలో జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు. దీనిని సానుకూలంగా మలుచుకోవాలన్నారు. కొణకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్‌రావు, భూపతి రమేష్ పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో కోలిండియా అథ్లెటిక్స్

మాట్లాడుతున్న జీఎం కవితా నాయుడు

కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 12: సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో స్థానిక ప్రకాశం స్టేడియంలో కోలిండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయి. వీటి నిర్వహణపై జీఎం (పర్సనల్) కవితానాయుడు బుధవారం హెడ్డాఫీస్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జీఎం (ఈఅండ్ఎం) దామోదర్ రావు, డీజీఎంలు రాజేంద్రప్రసాద్, రాజశేఖర్, ఏసీఎంవో నాగరాజు, ఎస్‌వోటు జీఎం వేణుమాధవ్, రామశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

నర్సరీని పరిశీలిస్తున్న కమిషనర్ సుజాత

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 12: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని వన నర్సరీలను బుధవారం కమిషనర్ కె.సుజాత పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు.

సమయ పాలన పాటించాలి

అశ్వారావుపేట, ఫిబ్రవరి 12: అంగన్‌వాడీ టీచర్లు సమయ పాలన పాటించాలని డీడబ్ల్యూవో లెనినా అన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పట్టణంలోని పేరాయిగూడెం, నెహ్రూ నగర్ అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం సందర్శించారు. పిల్లల హాజరు పట్టిక, రికార్డులను తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వలను పరిశీలించారు. సీడీపీవో ముత్తమ్మ, సూపర్‌వైజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 12: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 వాగ్దానాలు, 6 గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లో నిర్వహించే భారీ నిరసన ప్రదర్శన సభకు ప్రజలు భారీ ఎత్తున కదిలి వచ్చి జయప్రదం చేయాలని సీపీఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొక్కు సారంగపాణి, బట్టు ప్రసాద్ డివిజన్ నాయకులు మెస్సు గోపాల్, బత్తిని సత్యం పిలుపునిచ్చారు. బుధవారం ఆళ్లపల్లి మండలంలోని లక్ష్మీపురం, ఇప్పనపల్లిలో నిర్వహించిన పలు సమావేశాల్లో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ మంగ, బక్కయ్య, రామారావు, ఎల్లన్న, బోజ్జన్న, బాబు, అప్పారావు, రమణ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

కిరాణా షాపు ఎదుట బాధితుల ఆందోళన

రెండు దుకాణాలకు తాళం వేసి నిరసన

షాపు ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 12: మణుగూరు పట్టణంలోని శ్రీలక్ష్మీ శ్రీనివాస కిరాణ జనరల్ స్టోర్స్ ఎదుట బుధవారం బాధితులు నిరసన తెలిపారు. నిర్వాహకులు రామలక్ష్మణులు అప్పులు చేసి న్యాయవాది నుంచి అప్పులు ఇచ్చిన వారికి రూ.పది వేలు లోపు చెల్లిస్తామని నోటీసులు జారీ చేయడంతో ఒక్కసారిగా అందరూ ఉలిక్కి పడ్డారు. లబోదిబోమంటూ బాధితులు వారికి చెందిన రెండు దుకాణాలకు తాళాలు వేసి దుకాణాల ఎదుట ఆందోళనకు దిగారు. లాయర్ నోటీసులు రావడంతో సంబంధిత వ్యాపారుల దుకాణం ఎదుట మహిళలు రోధించారు. నమ్మకమైన మాటలతో నమ్మించి చివరికి నయవంచన చేశాడని ఆరోపిస్తూ విలపించారు.

పంచాయతీ కార్మికుని కుటుంబానికి భరోసా

అశ్వాపురం, ఫిబ్రవరి 12: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మొండికుంట గ్రామ పంచాయతీ కార్మికుడు చాతర్ల వెంకన్న కుటుంబానికి తోటి కార్మికులు భరోసాగా నిలిచారు. ఏఐటీయూసీ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.10,400 నగదు, 75 కేజీల బియ్యం వితరణగా అందజేసి ఔదార్యం చాటుకున్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బుధవారం ఈ సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వేర్పుల మల్లికార్జున్, ఎడెల్లి శ్రీను, తిప్పారెడ్డి శ్రీనివాసరెడ్డి, దరావత్ రాంబాబు, సున్నం శ్రీను, సామ చంద్రశేఖర్‌రెడ్డి, రవి, దొడ్డ వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రాజు, చమంతుల శ్రీను, చుక్కయ్య పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగులకు శిక్షణ

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 12: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఉద్యోగులకు ఎస్ఏపీ ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్‌మెంట్‌పై బుధవారం వైసీవోఏ క్లబ్‌లో ఏరియాలో ఈఆర్‌పీ డిపార్ట్‌మెంట్ కార్పొరేట్ బాధ్యులు ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. దీనిని జీఎం కృష్ణయ్య ప్రారంభించారు. ఎస్‌వోటు జీఎం రామస్వామి, డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు, అధికారులు రవికుమార్, మధుబాబు, సుధాకర్, దిలీప్‌కుమార్, శ్రీరమ్య పాల్గొన్నారు.

క్రికెట్ విజేతకు బహుమతి

టేకులపల్లి, ఫిబ్రవరి 12: మండలంలోని వెంకట్యాతండా గ్రామంలో శ్రీరామ్ మెమోరియల్ కప్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. 30 జట్లు పాల్గొన్నాయి. టేకులపల్లి టైగర్స్ టీమ్ విజేతగా నిలిచింది. విజేతలకు నగదు బహుమతిని, ట్రోఫీని అతిథులు అందజేశారు.

మసీద్ అభివృద్ధి నిధులకు వినతి

చంద్రుగొండ, ఫిబ్రవరి 12: చంద్రుగొండలోని మసీద్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ ముస్లిం మత పెద్దలు బుధవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణను ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. మహమ్మద్ షబ్బీర్ హుస్సేన్, ఇమామ్, మౌలాలీ, నాగుల్‌మీరా, అన్వర్ హుస్సేన్, ఇలియజ్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటలో బాల మేళా

అశ్వారావుపేట, ఫిబ్రవరి 12: స్థానిక ప్రాథమిక పాఠశాలలో బుధవారం కాంప్లెక్స్ స్థాయి బాలమేళాను ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎఫ్ఎల్ఎన్ స్ట్రాంగ్ టీచర్ కట్టా మధు, సీఆర్పీ ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 12: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అటవీ శాఖ సిబ్బంది సీజ్ చేశారు. కొమరారం ఫారెస్ట్ రేంజర్ ఉదయ్‌కుమార్ తెలిపిన వివరాలు.. మండలంలోని కొమరారం పంచాయతీలో బుధవారం అర్ధరాత్రి ఇసుకను రెండు ట్రాక్టర్లలో అక్రమంగా తరలిస్తున్నారని అందిన సమాచారంతో అటవీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వాటిని పట్టుకుని సీజ్ చేశారు. ఇద్దరిపై కేసు నమోదైంది.

కారుణ్య నియామక ఇంటర్వ్యూ

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 12: సింగరేణి ఇల్లెందు ఏరియాలో కారుణ్య నియామక దరఖాస్తుదారులకు క్వాలిటీ మేనేజర్ రాందాస్ బుధవారం జీఎం కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. అధికారులు జీవీ మోహన్‌రావు, అంజిరెడ్డి, రామకృష్ణ, అపర్ణ, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాటినం జూబ్లీ వేడుకలు

పాల్వంచ, ఫిబ్రవరి 12: తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్(1104) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు భాగంగా కేటీపీఎస్ కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో బుధవారం జరిగింది. పతాకాన్ని యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంగం సుధీర్ ఎగురవేసి, కేక్ కట్ చేశారు. విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. జెన్‌కో అధ్యక్షుడు కేశబోయిన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

కొత్తగూడెం ప్రగతి మైదాన్, ఫిబ్రవరి 12: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాలు.. కొత్తగూడెం కూలీ లైన్ ఏరియాకు చెందిన వెల్డింగ్ వర్కర్ మహమ్మద్ హుస్సేన్(35)–హసీన దంపతులు, తమ మధ్య గొడవల కారణంగా రెండేళ్ల నుంచి దూరంగా ఉంటున్నారు. మద్యానికి బానిసగా మారిన అతడు, అదే మత్తులో బుధవారం తన ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులు త్రీ టౌన్ పోలీసులకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని త్రీ టౌన్ ఎస్సై మస్తాన్ పరిశీలించారు. హుస్సేన్ కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు.

నేతాజీ మార్కెట్ ఏరియాలో మరొకరు..

కొత్తగూడెం ప్రగతి మైదాన్, ఫిబ్రవరి 12: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. త్రీ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. కొత్తగూడెంలోని నేతాజీ మార్కెట్ ఏరియాకు చెందిన మౌర్య గోపాల్ సింగ్(36)–లక్ష్మి దంపతుల మధ్య స్థిరాస్తి విక్రయం విషయంలో వివాదాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో, గోపాల్ సింగ్ ఈ నెల 10న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబీకులు వెంటనే భద్రాచలం ఆసత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సూచనతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసత్రికి తరలించారు. ఆ ఆస్పత్రిలో అతడు మంగళవారం మృతి చెందాడు. అతడి కుటుంబీకుల ఫిర్యాదుతో త్రీ టౌన్ ఎస్సై పురుషోత్తం కేసు నమోదు చేశారు. మృతదేహానికి కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో పోస్ట్‌మార్టం చేయించి, కుటుంబీకులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'భరోసా వెల్ఫేర్ సొసైటీ' ఆధ్వర్యంలో వితరణ

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 12: శ్రీవిద్యాభ్యాస పాఠశాలలో వి.సాయికార్తీక్ జన్మదినం సందర్భంగా భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.5 వేలు విరాళాన్ని హెచ్ఎం జగన్‌మోహన్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో పీఎం రాంబాబు, సేఫ్టీ ఆఫీసర్, భరోసా అధ్యక్షుడు లింగబాబు, సుధాకర్, అమీన్ ఉద్దీన్, జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి రిమాండ్

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 12: చెక్‌బౌన్స్ కేసులో ఓ వ్యక్తికి మెజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి రిమాండ్ విధించారు. 2023 డిసెంబర్‌లో అశ్వాపురం ప్రాంతానికి చెందిన ముత్యంబోయిన వెంకటేశ్వర్లు అదే మండలానికి చెందిన సున్నం సత్యనారాయణకు రూ.8 లక్షలు అప్పు ఇచ్చాడు. దానికి చెక్కును ఆధారంగా ఇవ్వగా బాధితుడు చెక్కును 2024 ఫిబ్రవరిలో బ్యాంకులో వేయగా బౌన్స్ అయ్యింది. బాధితుడు కోర్టులో కేసు దాఖలు చేయగా, కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దీంతో బుధవారం మెజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి సత్యనారాయణకు రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పారు.

చెక్ బౌన్స్ కేసులో జైలు

ఇల్లెందు, ఫిబ్రవరి 12: చెక్ బౌన్స్ కేసులో నేరస్తుడికి ఆరు నెలల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ ఇల్లెందు జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి దేవరపల్లి కీర్తిచంద్రికరెడ్డి బుధవారం తీర్పునిచ్చారు. వెంకటేశ్వర్లు నుంచి 2018లో బల్లెం ప్రభాకర్ అప్పు తీసుకుని తిరిగి ఇవ్వలేదు. కొన్నాళ్ల తర్వాత చెక్కు ఇచ్చాడు. బ్యాంకులో తగినంత నగదు లేకపోవడంతో ఆ చెక్కు చెల్లలేదు. దీంతో, వెంకటేశ్వర్లు కోర్టులో ఫిర్యాదు చేశారు. నిందితుడు బల్లెం ప్రభాకర్‌పై నేరం రుజువవడంతో అతడికి ఆరు నెలల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ, వెంకటేశ్వర్లుకు నష్ట పరిహారంగా రూ.2లక్షలు ఇవ్వాలని బుధవారం తీర్పునిచ్చారు.

వైభవంగా రంగనాయకుల స్వామివారి కల్యాణం

స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం, ఫిబ్రవరి 12: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన రంగనాయక స్వామి ఆలయంలో బుధవారం రాత్రి స్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. రంగనాయకుల గుట్టపై ఉన్న భక్తరామదాసు ధ్యాన మందిరంలో గోదాదేవి, రంగనాయకస్వాములను ప్రత్యేక వేదికపై ఆసీనులను చేశారు. అనంతరం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి వారి కల్యాణానికి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను అందజేశారు. ఆలయ ఏఈవో శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకులు కత్తి శ్రీనివాస్, లింగాల సాయిబాబా, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

టీపీహెచ్‌డీఏ జిల్లా విస్తృత సమావేశం

డీఎంహెచ్‌వోకు వినతిపత్రం ఇస్తున్న డాక్టర్లు

కొత్తగూడెం గణేష్ టెంపుల్, ఫిబ్రవరి 12: తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్(టీపీహెచ్‌డీఏ) జిల్లా విస్తృత సమావేశం బుధవారం కొత్తగూడెంలో జరిగింది. పీహెచ్‌సీల్లోని సమస్యలపై చర్చించింది. వీటిని పరిష్కరించాలని కోరుతూ డీఎంహెచ్‌వోకు నాయకులు వినతిపత్రం ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలాజీనాయక్, నాయకులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ స్పందన, డాక్టర్ మధువరన్ పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల సిబ్బందికి శిక్షణ

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): పంచాయతీ ఎన్నికల సిబ్బందికి పాత కొత్తగూడెంలోని ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో గురువారం శిక్షణ ఉంటుందని డీపీవో చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌ఓలు 174 మందికి, ఏఆర్‌ఓలు 176 మందికి, ఎంటీలు 46 మందికి మాస్టర్ ట్రైనీలు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఉదయం 10.00 గంటలకు శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు.

కంటి ఆపరేషన్లు చేయడం అభినందనీయం

భద్రాచలం, ఫిబ్రవరి 12: భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కాలేజీ, రెడ్ క్రాస్ సంస్థ, అవోపా, వాసవీ సంయుక్త ఆధ్వర్యంలో 1021 కంటి ఆపరేషన్లు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో బుధవారం 55 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసిన సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మారుతి కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు సేవలు మరువలేనివని, ఏజెన్సీలో వేల మందికి కంటి ఆపరేషన్లు చేయించిన ఘనత వారిదే అన్నారు. కార్యక్రమంలో జి.రాజారెడ్డి, వై.సూర్యనారాయణ, వి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం మార్కెట్ కమిటీ కార్యదర్శి సస్పెన్షన్

భద్రాచలం, ఫిబ్రవరి 12: భద్రాచలం మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్.శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందనరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అశ్వాపురం మండలం నెల్లిపాక బంజరలోని సీసీఐ కొనుగోలు కేంద్రంలో నకిలీ టీఆర్(తాత్కాలిక రిజిస్ట్రేషన్)ల పేరుతో నిధులను స్వాహా చేసినట్లు విజిలెన్సు విచారణలో తేలడంతో సస్పెన్షన్ వేటు పడింది. శ్రీనివాస్ స్థానంలో కొత్తగూడెం మార్కెటింగ్ డైరెక్టర్ నాగేందర్‌ను భద్రాచలం ఏఎంసీ ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమించారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

భద్రాచలం, ఫిబ్రవరి 12: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు విద్యాశాఖను తనవద్దే పెట్టుకోవడంతో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని, తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మునిగెల శివ ప్రశాంత్ అన్నారు. భద్రాచలంలో బుధవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిదులు కేటాయించాలని, ఫీజు రీయంబర్స్‌మెంటు, మెరిట్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు.

నేడు, రేపు మంచినీటి సరఫరా బంద్

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 12: మణుగూరు పీవీ కాలనీ, బంగ్లోస్ ఏరియా, అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ల యజమానులకు, రైల్వే స్టేషన్ పరిసరాల్లో నివసించే కార్మికులకు ఈ నెల 13, 14 తేదీల్లో గోదావరి మంచినీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు జీఎం సివిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నుంచి మంచినీటి సరఫరా చేసే పాత పైప్‌లైన్లు రాజుపేట మెయిన్ రోడ్డులో తరచూ మరమ్మతులకు గురవుతుందని, పాత పైప్‌లైన్ తీసి కొత్త పైప్‌లైన్లు మార్చేందుకు అంతరాయం ఉంటుందని, కార్మికులు, కుటుంబ సభ్యుల వారు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. 15వ తేదీ సాయంత్రం నుంచి యథావిధిగా తాగునీటి సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.

క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సిలింగ్

రామవరం, ఫిబ్రవరి 12: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో క్వార్టర్ల కేటాయింపునకు ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులు 84 మంది దరఖాస్తు చేశారు. వారికి అధికారులు బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. 39 మంది తమ అర్హతకు తగిన క్వార్టర్లను తీసుకున్నారు. ఏడుగురు మాత్రం తీసుకోలేదు. ఇన్‌చార్జ్ ఎస్‌వోటు జీఎం వెంకటేశ్వరరావు, డీజీఎం (పర్సనల్) శివకేశవరావు, ఏరియా ఇంజినీర్ లక్ష్మణమూర్తి, ఇన్‌చార్జ్ (సివిల్ డిపార్ట్‌మెంట్) రాజారాం, ఏఐటీయూసీ నుంచి మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్టివేత

ఇల్లెందు, ఫిబ్రవరి 12: ఇల్లెందు మున్సిపాలిటీలో వీధి కుక్కల బెడదను తగ్గించేందుకు కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాలిచ్చారు. స్టేషన్ బస్తీ ఏరియా, గోవింద్ సెంటర్ తదితర ప్రాంతాల్లో బుధవారం 12 వీధి కుక్కలను డాగ్ క్యాచర్స్ పట్టుకున్నారు. వాటిని కొత్తగూడెంలోగల డాగ్ కేర్ సెంటర్‌కు పంపారు.

మాస్టర్ ప్లాన్‌కు డ్రోన్ సర్వే

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 12: కొత్తగూడెం మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ కోసం సర్వే ఆఫ్ ఇండియా బృందం బుధవారం డ్రోన్ ద్వారా సర్వే నిర్వహించింది. గ్రౌండ్ చెక్ పాయింట్ల ఏర్పాటు పనులను పరిశీలించింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 12: మణుగూరు పట్టణంలో మంగళవారం రాత్రి లారీ, బైక్ ఢీ కొట్టిన ఘటనలో తీవ్ర గాయాలైన యువకుడు బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు రామానుజవరం ప్రాంతానికి చెందిన నడికొప్పుల సంపత్ అనే యువకుడు తాపీ పనులు చేసుకొని ఇంటికి వస్తుండగా లారీ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సంపత్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.

చర్ల మండలంలో మరో వ్యక్తి..

చర్ల, ఫిబ్రవరి 12: మండలంలోని గోగుబాక సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుమ్ముగూడెం మండలం జడ్ వీరబద్రారం గ్రామానికి చెందిన కొమరం రాంబాబు (47) మృతిచెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. రాంబాబు ఆర్ కొత్తగూడెం గ్రామంలోని బంధువుల ఇంట జరిగిన కర్మలకు హాజరై స్వగ్రామం జడ్ వీరభద్రారం తిరిగి వెళ్తున్నాడు. గోగుబాక శివారుకు రాగానే ఇసుకతో వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టగా రాంబాబు అక్కడికక్కడే మృతిచెందాడు. చర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.